




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఆంధ్రప్రదేశ్



RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 4, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-





## 5ఆస్కార్‌లను గెలుచుకున్న (వేశ్యకథ) "అనోరా"

అక్షర విజేత,హైదరాబాద్

లాస్ ఏంజిల్స్‌లోని ఐకానిక్ డాల్బీ థియేటర్ ఆస్కార్ అకాడమీ అవార్డుల ప్రకటనకు వేదిక అయింది. ఈ నేపథ్యం లో డాల్బీ థియేటర్‌లో 97వ అకాడమీ అవార్డుల వేడుక నేడు గ్రాండ్ గా జరిగింది. ఈ వేడుకల్లో విజేతలకు ఆస్కార్ అవార్డులు అందించారు. ఆస్కార్స్-2025లో మైకీ మాడిసన్ ఉత్తమ నటిగా నిలిచిన విషయం తెలిసిందే.

-మిగతా2లో



## సింహ సఫారీకి వెళ్లిన ప్రధాని మోడీ

అక్షర విజేత,గుజరాత్:

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లోని జునాగఢ్ జిల్లాలోని గిర్ వన్యప్రాణుల అభయారణ్యంలో సింహ సఫారీకి వెళ్లారు. సిన్హ్ సదన్ నుండి ప్రధాని కొంతమంది మంత్రులు, అటవీ శాఖ సీనియర్ అధికారులతో కలిసి ఆయన సింహ సఫారీకి వెళ్లారు. గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయం అయిన ససన్ గిర్‌లో

-మిగతా2లో




# కోలుకోవడానికి సామ్రాజ్యవాద వ్యూహం

ఎడిటర్ డా॥అనిల్ కుమార్

డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విదేశాంగ విధానం రాజకీయ వ్యాఖ్యాతలను గందరగోళానికి గురిచేస్తోంది. ఉక్రెయిన్ విషయంలో వెంటనే శాంతి నెలకొనాలన్న వైఖరిని తీసుకున్న ట్రంప్ మరో వైపు గాజాలో ఏకంగా ఒక జాతి మొత్తాన్నే తుడిచిపెట్టే వైఖరిని ప్రకటించాడు. ఇలా పరస్పరం విరుద్ధంగా పైకి కనిపిస్తున్న ఈ విధానాలను చూసేవారు ట్రంప్ ప్రభావం ఈ ప్రపంచ వ్యవహారాల మీద సాను కూలంగా ఉండబోతుందా లేక ప్రతికూలంగానా అని అయోమయంలో పడతారు. ఈ అయోమయానికి కారణం ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు కావు, సామ్రాజ్య వాదం స్వభావాన్ని అర్థం చేసుకోలేకపోవడంలోనే ఉంది. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని మరింత ఉధృత స్థాయికి, అవసరమైతే అణుయుద్ధానికి సైతం, తీసుకుపోవడమా లేక క్రమంగా సామ్రాజ్య వాద ఆధిపత్యాన్ని కోల్పోవడమా అన్న స్థితికి సామ్రాజ్యవాదం చేరుకుంది. అమెరికా ఎటూ దారి లేని ఒక మూలకు ఇరుక్కుపో యింది. ఇప్పుడు డొనాల్డ్ ట్రంప్ ఆ ఇరకాటం నుండి సామ్రాజ్య వాదాన్ని తప్పించ డానికి ప్రయత్నిస్తున్నాడు. అతడు శాంతిని కోరుతున్నాడా లేక యుద్ధాన్నా అన్న ప్రశ్న కాని, యూరోపియన్ దేశాల ప్రయోజనాలు అతగాడి దృష్టిలో ఉన్నాయా లేవా అన్న ప్రశ్న కాని ఇక్కడ ప్రధానం కాదు. సామ్రాజ్యవాదాన్ని ప్రస్తుత ఇరకాటం నుండి బయటకు తీసుకురావడానికి ట్రంప్ అనుసరిస్తున్న వ్యూహం ఉపయోగపడుతుందా లేదా అన్నదే ప్రధాన ప్రశ్న.

-మిగతా2లో

# మండలిలో బొత్స, అచ్చెన్నాయుడు వాగ్వాదం

- అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ బొత్స సవాల్
- ఏం చేశారని చర్చకు రావాలంటూ అచ్చన్న కౌంటర్
- మీ ఐదేళ్లలో ఒక్క ఇల్లు కట్టారా అంటూ నిలదీత
- మార్కెట్ యార్డ్ లను భ్రష్టు పట్టించారు



అక్షర విజేత, వెలగపూడి

శాసనమండలిలో ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి, శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ బొత్సా సత్యనారాయణ మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను నాశనం చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు తీసుకువచ్చామని అచ్చెన్నాయుడు తెలిపారు. గాలి వచ్చినా గాలి లేకపోయినా తాను ప్రజా జీవితంలోనే ఉన్నానని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చ పెట్టాలని బొత్సా సత్యనారాయణ సవాల్ విసిరారు. ఎమ్మెల్యే అయ్యావు మంత్రి అయ్యావు ఇంకా ఏమి లేదు అవ్వడానికి అని అచ్చెన్నాయుడుని ఉద్దేశించి బొత్సా సత్యనారాయణ వ్యాఖ్యానించారు.

-మిగతా2లో




# పోసానికి గుండె దడదడ జైలు గోడల్లో కటకట

- వీడని శ్రీకృష్ణజన్మస్థానం
- ఇప్పటికి 17 కేసులు పలకరింత
- మూడు జిల్లాల పోలీసులు పడిగాపులు
- తాజాగా పల్నాడుకు అప్పగింత
- ఆ తరువాత అనంత.. అల్లూరి జిల్లాలు రెడీ
- ఇంతకీ విముక్తి ఎప్పుడో.. హరి హరా వీరమల్లూ

వివరాలు 3లో..

## చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటి



అక్షర విజేత,వెలగపూడి

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతోన్న వేళ అసెంబ్లీలోని సీఎం చంద్రబాబు ఛాంబర్‌కు వెళ్లారు డిప్యూటీ సీఎం పవన్.. అసెంబ్లీ హాల్ నుంచి సిఎం చంద్రబాబుతో కలిసి ఆయన ఛాంబర్‌కు వెళ్లిన పవన్.. రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై సమావేశంలో చర్చించనట్టుగా తెలుస్తోంది..

-మిగతా2లో



# పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి

- దశలవారీగా స్కూళ్లలో ప్రహరీగోడల నిర్మాణం చేపడతాం
- నాడు-నేడు అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

అక్షర విజేత,అమరావతి:


రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి ప్రహరీగోడల నిర్మాణానికి 3వేలకోట్లు అవసరం, ఉపాధి హామీ, మన బడి మన భవిష్యత్తు నిధుల కన్వర్జెన్స్ తో దశలవారీగా ప్రహరీగోడల నిర్మాణం చేపడతామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీగోడల నిర్మాణం, నాడు-నేడు అక్రమాలు, అసంపూర్తిగా నిలచిపోయిన భవనాలు, కనీస మౌలిక

-మిగతా2లో

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## 5ఆస్కార్‌లను గెలుచుకున్న (వేశ్యకథ) "అనోరా"




'అనోరా' చిత్రానికి గాను ఆమె ఉత్తమ నటిగా అవార్డును గెలుచుకుంది. పట్టుమని 10 చిత్రాల్లో కూడా నటించకుండానే మైకీ మాడిసన్ ఈ ఘనత సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ క్రమంలో ఆస్కార్స్-2025లో హాలీవుడ్ ఫిల్మ్ అనోరా సంచలనంగా మారింది. 'అనోరా' అనే రొమాంటిక్ కామెడీ మూవీకి బెస్ట్ పిక్చర్‌తో సహా 5 కేటగిరీల్లో అవార్డులు వచ్చాయి. ఈ మూవీలో వేశ్యల గురించి ఉంటుంది. వారి గురించి చాలా అద్భుతంగా సినిమాలో వివరించారు. రష్యాలోని రిచ్ ఫ్యామిలీ యువకుడు అమెరికాలో ఒక వేశ్యను ప్రేమ వివాహం చేసుకుంటాడు. ఈ విషయం తెలియడంతో అతడిని పేరెంట్స్ ఇంటికి తీసుకెళ్లిపోతారు. ఆ తర్వాత ఏం జరిగిందనేదే ఈ మూవీ కథ. 'అనోరా' అనేది ఒక లాటిన్ పదం. దీనికి తెలుగులో 'గౌరవం' అని అర్థం. 'వేశ్యలూ మనుషులే.. వారిని చిన్న చూపు చూడొద్దు' అని ఈ మూవీలో చూపించారు. ప్రస్తుతం ఈ మూవీ ఆస్కార్ అవార్డు గెలుచుకుంది.

## సింహ సఫారీకి వెళ్లిన ప్రధాని మోడీ

ప్రధానమంత్రి జాతీయ వన్యప్రాణుల బోర్డు ఏడవ సమావేశానికి కూడా అధ్యక్షత వహిస్తారు. ఎన్బీడబ్ల్యూఎల్ లో ఆర్మీ చీఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, ఈ రంగంలో పనిచేస్తున్న ఎన్జీవోల ప్రతినిధులు, చీఫ్ వన్యప్రాణుల వార్డెన్లు, వివిధ రాష్ట్రాల కార్యదర్శులు సహా 47 మంది సభ్యులు ఉన్నారు. సమావేశం అనంతరం, ప్రధాని మోదీ ససన్‌లో కొంతమంది మహిళా అటవీ సిబ్బందితో కూడా సంభాషిస్తారు. ఆసియాటిక్ సింహాల సంరక్షణ కోసం ఉద్దేశించిన ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 2,900 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసిందని ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం, ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని 9 జిల్లాల్లోని 53 తాలూకాలలో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసిస్తున్నాయని తెలిపారు. ఒక జాతీయ ప్రాజెక్టులో భాగంగా, జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాల్య వద్ద 20.24 హెక్టార్లకు పైగా భూమిలో నేషనల్ రిఫరల్ సెంటర్ ఫర్ వైల్డ్‌లైఫ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

## చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటి

అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నాయని అభిప్రాయపడ్డారు పవన్ కల్యాణ్.. ఇక, మే నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత పథకాలపై ఈ భేటీలో చర్చకు వచ్చింది..

మరోవైపు, ఇప్పటికే ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ కూడా రావడంతో.. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికపైనా సీఎం , డిప్యూటీ సీఎం ల మధ్య చర్చలు సాగినట్టుగా తెలుస్తోంది.. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక పైనా సమావేశంలో చర్చించినట్లు సమాచారం.. అయితే, మొత్తంగా అసెంబ్లీలోని చంద్రబాబు ఛాంబర్‌లో జరిగిన సీఎం, డిప్యూటీ సీఎంల సమావేశంఉ దాదాపు గంట పాటు జరిగింది.. అసెంబ్లీకి వైసీపీకి దూరంగా ఉండడం.. శాసన మండలికి మాత్రం హాజరుకావడంపైనా ఈ సమావేశంలో చర్చించినట్టుగా తెలుస్తోంది.

## మండలిలో బొత్స,అచ్చెన్నాయుడు వాగ్వాదం

2014-19 ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద పేదలకు ప్రభుత్వం ఇళ్లు కట్టించి ఇచ్చిందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ఒక్క ఇళ్లు కూడా కట్టలేదని మండిపడ్డారు. కట్టిన ఇళ్లకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని చెప్పారు. జగనన్న కాలనీలు అన్నారు.. దాని గురించి తాను ఏమీ మాట్లాడాల్సిన పనిలేదు.. ఏం జరిగిందో అందరికీ తెలుసునని అన్నారు. కేంద్రం డబ్బులతోనే కథ నడిపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. తాము పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఒక మంచి ఆలోచనతో ముందుకు వెళు తున్నామన్నారు. వైసీపీ హయాంలో ఎంత ఖర్చు చేశారో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.మిర్చి రైతులపై వైసీపీ సభ్యులు మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఏపీ అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై ఇవాళ(సోమవారం) చర్చ ప్రారంభమైంది. వివిధ కేటాయింపులు, సంక్షేమానికి నిధుల అంశాలపై చర్చిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి అచ్చెన్నాయుడు చర్చించారు. వైసీపీ హయాంలో గుంటూరు మిర్చి యార్డు అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుంటూరు మిర్చి యార్డులో జరిగిన అవినీతిపై విచారణ చేశామని అన్నారు.మిర్చి ధరలపై సీఎం చంద్రబాబు, తాను సమీక్ష చేశానని అన్నారు. మిర్చి రైతులకు లాభం రావాలని 5 గంటలసేపు సీఎం చర్చించారు. మిర్చి ధరలపై ఎగుమతిదారులు, మిర్చి రైతులతో సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారని అన్నారు. మిర్చి రైతులకు లాభం రావాలని కేంద్ర వ్యవసాయమంత్రితో సీఎం చంద్రబాబు మాట్లాడారని గుర్తుచేశారు. మార్కెట్?లో మిర్చికి రూ.11,500 ఉంటే రూ.7,500కే కొనాలని వైసీపీ జీవో ఇచ్చిందని తెలిపారు.

### బిల్లులు ఇవ్వలేదనడం అవాస్తవం: బొత్స సత్యనారాయణ

2014 - 19 ఇళ్లు కట్టిన వారికి వైసీపీ ప్రభుత్వ హయంలో బిల్లులు ఇవ్వలేదని మాట్లాడటం అవాస్తవమని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు అందరికీ బిల్లులు ఇచ్చామని గుర్తుచేశారు. అర్హత లేకుండా కట్టుకుని బిల్లులు కావాలన్న వారికి మాత్రమే ఇవ్వలేదని చెప్పారు. కూటమి నేతలు కేవలం రాజకీయ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం రాజకీయ కక్ష్యలతో ఇవ్వలేదని చెప్పటం సరికాదన్నారు.వైసీపీ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికీ అన్నీ పథకాలు ఇచ్చిందని తెలిపారు. మా పార్టీ వాళ్ళకే పనులు, పథకాలు ఇవ్వాలని అప్పటి మా ముఖ్యమంత్రి జగన్ ఎప్పుడూ చెప్పలేదని అన్నారు. తమ ప్రభుత్వంలో గత ఐదేళ్లలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు ఇచ్చామని బొత్స సత్యనారాయణ గుర్తుచేశారు. మిర్చి రైతుల సమస్యలపై కౌన్సిల్‌లో వాయిదా తీర్మానాన్ని వైసీపీ ఇచ్చింది. వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. వెల్‌లోకి వెళ్లి వైసీపీ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు.

## పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి

సదుపాయాలు, డ్రగ్స్ నివారణపై శాసనసభ్యులు అదితి గజపతిరాజు (విజయనగరం), మిరియాల శిరీషకుమారి (రంపచోడవరం), బండారు శ్రావణి శ్రీ (శింగనమల), పల్లె సింధూర రెడ్డి (పుట్టపర్తి) అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ ఇటీవల మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో పాఠశాలల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, అవుట్ కమ్స్ పై స్టార్ రేటింగ్ ఇచ్చాం. కనీస మౌలిక సదుపాయాలు లేని 1,2 స్టార్ రేటింగ్ పాఠశాలలల్లో లీక్ ప్రూఫ్ భవనాలు, బెంచిలు, టాయ్ లెట్లు, తాగునీరు వంటి కనీస మౌలిక సదుపాయాలపై దృష్టిపెట్టాం.ఈరోజు గౌరవ శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటుచేస్తున్నాం. గత ప్రభుత్వం 117 జిఓతో నిరుపేద పిల్లలకు విద్యను దూరం చేసింది. గత ప్రభుత్వ నిర్వాకంతో ప్రభుత్వ స్కూళ్లలో 12లక్షలమంది విద్యార్థులు తగ్గిపోయారు. 117 జిఓకు ప్రత్యామ్నాయంపై ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చిస్తున్నాం. నాడు-నేడులో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులకు సంబంధించి వివరాలు సేకరించి, వాటిని పూర్తిచేస్తాం. 117 ప్రత్యామ్నయంపై చర్చించిన తర్వాత టీచర్ ట్రాన్స్ ఫర్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బిల్డ్ చేస్తాం. గత ప్రభుత్వం చేపట్టిన నాడు %-% నేడు పనులపై అనేక ఆరోపణలు వచ్చాయి, 117 జిఓ కారణంగా పనులు ప్రారంభించిన కొన్ని పాఠశాలలు మూతపడ్డాయి. నాడు-నేడు అవతకవకలపై నివేదిక తెప్పించుకుని, సభ్యులతో చర్చించిన తర్వాత చర్యలు తీసుకుంటాం. రంపచోడవరం నియోజకవర్గంలో 80పాఠశాలల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉంది. ఇక్కడ ప్రత్యేక పథకం ద్వారా మౌలిక సదుపాయాలు పూర్తిచేస్తాం.కెజిబివిలకి సంబంధించి నూరుశాతం ప్రహరీగోడలను ఈ సంవత్సరం డిసెంబర్ లోగా పూర్తిచేస్తాం. రాబోయే 3నెలల్లో సిసి టివి, లైటింగ్ ఏర్పాటుచేస్తాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వంతోపాటు సభ్యులంతా బాగస్వాములు కావాలి. పాఠశాలలకు స్టార్ రేటింగ్ తోపాటు లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ లో సంస్కరణలు తెస్తున్నాం. సభ్యులు వారి నియోజకవర్గాల్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద నిధులు సమీకరించుకొని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషిచేసి, స్టార్ రేటింగ్ మెరుగు పర్చాలి. అందరూ కలసికట్టుగా ప్రహరీగోడలు, బేసిక్ ఇన్ ఫ్రా కు చొరవచూపాలి. రాబోయే అయిదేళ్లలో ప్రభుత్వ స్కూళ్లలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ చెప్పారు.డ్రగ్స్ నివారణకు చేపడుతున్న చర్యలపై లోకేష్ సమాధానమిస్తూ%ా% డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్ చేపడుతున్నాం. గంజాయి కారణంగా ఒక తరం ఎలా నాశనమవుతుందో తెలియజెప్పి, విద్యార్థుల్లో చైతన్యం కలిగించేందుకు ప్రతిపాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటుచేస్తున్నాం. వీటిని రాష్ట్రవ్యాప్తంగా అన్నిపాఠశాలలు, కాలేజిల్లో ఏర్పాటు చేస్తాం. పదోతరగతి, ఇంటర్ పరీక్షల తర్వాత ఈ క్లబ్బులను యాక్టివేట్ చేస్తామని అన్నారు.

### విద్యార్థిని మరణం కలచివేసింది.

కర్నూలుజిల్లా సి.బెళగల్ మండలం పోలకల్ జిల్లాపరిషత్ హైస్కూలు ఆవరణలో ఇటీవల దురదష్టవశాత్తు చెట్టు విరిగిపడిన ఘటనలో గాయాలపాలై చికిత్సపొందుతూ 8వతరగతి విద్యార్థిని శ్రీలేఖ (14) మృతి చెందడం నన్ను తీవ్రంగా కలచివేసింది. చిన్నారి శ్రీలేఖ మృతితో ఆమె తల్లిదండ్రులకు కలిగిన నష్టం తీర్చలేనిది. శ్రీలేఖ కుటుంబానికి ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలుస్తుందని నారా లోకేష్ సభలో చెప్పారు.

త్వరలోనే మెగా డిఎస్సీ ప్రకటన చేస్తాం

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే మెగా డిఎస్సీ ప్రకటిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. వైసిపి సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ (సంతనూతలపాడు), ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి (రాజంపేట), రేగం మత్స్యలింగం (అరకు), బి.విరూపాక్షి (ఆలూరు) పంపిన ప్రశ్నకు మంత్రి లోకేష్ శాసనసభలో సమాధానమిచ్చారు. ఇదిలావుండగా%ా% గత వైసిపి ప్రభుత్వం అయిదేళ్ల హయాంలో ఒక్క డిఎస్సీ కూడా విడుదల చేయలేదు. గత 30ఏళ్లలో టిడిపి ప్రభుత్వాల హయాంలో 13 డిఎస్సీలను నిర్వహించి, 1,80,272 టీచర్ పోస్టులను భర్తీచేశారు. రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ లో 2014-19 నడుమ చంద్రబాబునాయుడు నేతృత్వంలోని టిడిపి ప్రభుత్వం 2014,18,19లలో మూడు డిఎస్సీల నిర్వహణ ద్వారా 16,701 టీచర్ పోస్టులను భర్తీచేసింది. ఇందుకు సంబంధించిన పూర్తిస్థాయి గణాంకాలను విడుదల చేశారు.

## కోలుకోవడానికి సామ్రాజ్యవాద వ్యూహం

ఒక చేత్తో బెల్లం ముక్క, ఇంకో చేత్తో బెత్తం పట్టుకున్న వైఖరిని ఇప్పుడు ట్రంప్ చేపట్టాడు. పశ్చిమ దేశాలకు రష్యా లొంగివస్తుందని ఆశించి ఉక్రెయిన్ యుద్ధాన్ని సామ్రాజ్యవాదం రెచ్చగొట్టింది. కాని అది నెరవేరేది కాదని ఇప్పుడు వాళ్లకి స్పష్టమైంది. ఈ యుద్ధంతో రూబుల్‌ను పనికిరాని గులకరాయిగా చేసిపారేస్తామని అనుకున్నది కాస్తా గల్లంతై ఉక్రెయిన్ భూభాగమే అంతకంతకూ రష్యా అధీనంలోకి పోతోంది. పైగా ఆంక్షలకు ముందు డాలర్‌తో పోల్చి నప్పుడు ఉండిన విలువ కన్నా రూబుల్ ఇప్పుడు మరింత బలంగా పుంజుకుంది. పైగా ఆ ఆంక్షలు ఎదురుతిరిగి ఇప్పుడు అమెరికన్ డాలర్ ఆధిపత్యానికే ఎసరు పెడుతున్నాయి.

బ్రిక్స్ దేశాల కజన్ శిఖరాగ్ర సమావేశం డాలర్-రహిత వాణిజ్యాన్ని వాస్తవ రూపం ధరించేట్టు చేయడం ఎలా అన్నది తీవ్రంగానే చర్చించింది. సామ్రాజ్యవాదుల ఆంక్షలు చిన్న చిన్న దేశాల మీద, అది కూడా కొద్ది దేశాలమీద పనిచేయవచ్చు. కాని రష్యా వంటి ఒక పెద్ద దేశం మీద, అందునా చాలా వనరులను కలిగి వున్న దేశం మీద, దానితో బాటు అనేక దేశాల మీద ఏకకాలంలో ఆంక్షలను అమలు చేయడానికి పూనుకున్నప్పుడు అవి పనిచేయడం లేదు. పైగా సామ్రాజ్య వాద ఆధిపత్యాన్ని ఎదిరించేందుకు ఒక కూటమిగా పలు దేశాలు ఏర్పడడానికి ఆ ఆంక్షలు పురి కొల్పాయి. సామ్రాజ్య వాదానికి ప్రత్యామ్నాయంగా ఇంకొక వాణిజ్య ఏర్పాటు రూపొందే పరిస్థితి వచ్చింది.

ట్రంప్ అధికారం చేపట్టేనాటికి ఇదీ పరిస్థితి. ట్రంప్ బెత్తాన్ని ఏవిధంగా చూపించి బెదిరిస్తున్నదీ మనకు తెలుస్తూనే వుంది. డాలర్-రహిత వ్యాపారం కోసం ప్రయత్నించే దేశాలన్నింటిపైనా భారీ సుంకాలను విధిస్తానని ట్రంప్ బెదిరిస్తున్నాడు. ఇది పెట్టుబడిదారీ నియమాలను సైతం అడ్డగోలుగా కాలదన్నడమే. పెట్టుబడిదారీ వ్యాపార నియమాల ప్రకారం ఏ దేశమైనా మరో దేశంతో వాణిజ్య ఒప్పందానికి సిద్ధపడినప్పుడు పరస్పరమూ అంగీకరించిన పక్షంలో, ఏ కరెన్సీనైనా మారకానికి ఉపయోగించవచ్చు. అదే విధంగా తన దగ్గర విదేశీ కరెన్సీని దేన్నైనా నిల్వ ఉంచుకోవచ్చు. పెట్టుబడిదారీ వాణిజ్యంలో ఉన్న ఈ స్వేచ్ఛను నిరాకరించి అధిక సుంకాలను విధించడం అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థను తనకు తోచినట్టు మెలితిప్పి మెడలు వంచేందుకు ప్రయత్నించడమే ఔతుంది. దీన్ని ఏ అంత ర్జాతీయ వ్యవస్థా అంగీకరించదు. కాని బహిరంగంగానే తన పొగరును ప్రదర్శించడానికి వెనుకాడని ట్రంప్ వంటి వారికి ఈ విషయంలో ఏ మాత్రమూ ఖాతరు లేదు.

ఉక్రెయిన్ యుద్ధాన్ని వెంటనే ముగించేందుకు ప్రయత్నించడం ట్రంప్ చూపుతున్న బెల్లం ముక్క. అమెరికాకు, పాశ్చాత్య సామ్రాజ్యవాదానికి ప్రత్యామ్నాయంగా ఒక శక్తివంతమైన కూటమి ఏర్పడకుండా నివారించడం, రష్యాకు అభ్యంతరం లేని విధంగా యుద్ధ విరమణ షరతులు ఉండేలా చూడడం ద్వారా ఆ ప్రత్యామ్నాయ కూటమికి రష్యాను దూరంగా ఉంచడం ఈ ప్రయత్నం వెనుక ఉద్దేశ్యం. దాని వలన సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని సవాలు చేసే ప్రయత్నాలు బలహీనపడతాయి.

ఉక్రెయిన్ యుద్ధం ముగియడం అనేది అందరూ స్వాగతించాల్సి విషయమే. కాని ఇదేదో శాంతి కాముకత నుంచి వచ్చిన పరిణామం అనో లేక అమెరికా యూరోపియన్ దేశాల భద్రతా ప్రయోజనాలను సైతం బలిచేసి తన స్వంత ప్రయోజనాలను నెరవేర్చుకోడానికి చూస్తోందనో అనుకుంటే పొరపాటు. ట్రంప్ ఏదో శాంతి స్థాపనాదీక్ష చేపట్టాడనుకోవద్దు. అదే వాస్తవమైతే గాజా గురించి అంత దారుణంగా ప్రకటన చేయడు. నిజానికి పెట్టుబడిదారీ విధానం స్వభావికంగానే శాంతికి వ్యతిరేకం. "మేఘాలు వర్షాన్ని ఏ విధంగా తమతో తీసుకువస్తాయో, పెట్టుబడిదారీ విధానం యుద్ధాన్ని తనతో తీసుకువస్తుంది" అని జీన్ జారెస్ అనే ఫ్రెంచి సోషలిస్టు అన్నాడు. ఇప్పుడు ట్రంప్ లక్ష్యం సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని మరింత బలమైన స్థితిలోకి తీసుకుపోవడమే తప్ప శాంతి స్థాపన కాదు. అదే విధంగా, యూరోపియన్ దేశాల రక్షణ అన్నది పూర్తిగా ఊహాజనిత సమస్య. రష్యా ఏనాడూ యూరోపియన్ భద్రతకు ముప్పు తలపెట్టలేదు. రష్యన్ సామ్రాజ్యవాదం యూరప్‌ను ఆక్రమించుకుం టోందంటూ జరిగిన ప్రచారమంతా నాటో కూటమి ఏర్పాటును సమర్ధించుకోవడం కోసం ముందుకు తెచ్చినదే. అందుచేత ఇప్పుడు ట్రంప్ చేస్తున్న ఉక్రెయిన్ యుద్ధ విరమణ ప్రతిపాదన వలన యూరోపియన్ భద్రతకు వాటిల్లే ప్రమాదమేమీ లేదు.

ఇంతవరకూ సామ్రాజ్యవాదం అనుసరించిన వ్యూహం ఒకలా ఉంది. రష్యా మీదకు దూకుడుగా పోయి దానిని లొంగదీయడమే ఆ వ్యూహం. బైడెన్ మొదలుపెట్టిన ఆ వ్యూహం పని చేయకపోగా సామ్రాజ్యవాదాన్నే ఇరు కున పెట్టింది. ఇప్పుడు ట్రంప్ ముందుకు తెస్తున్న ప్రత్యామ్నాయ వ్యూహం ఉక్రెయిన్ యుద్ధాన్ని వెంటనే ముగించి రష్యాను సామ్రాజ్యవాద వ్యతిరేక కూటమి వైపు పోకుండా పక్కకు తప్పించడం. యూరోపియన్ దేశాల పాలకులు ఇంకా పాత వ్యూహానికే కట్టుబడి వున్నారు. ట్రంప్ ప్రత్యామ్నాయ వ్యూహంతో వ్యవహరిస్తున్నాడు. ఈ వ్యూహం పట్ల జర్మనీలోని ఎ.ఎఫ్.డి అనే నయా నాజీ పార్టీ అచ్చంగా ట్రంప్ మాదిరిగానే స్పందించి ఉక్రెయిన్ యుద్ధాన్ని వెంటనే నిలుపు చేయాలని అంటోంది. అదే సమయంలో పాలస్తీనా విషయంలో పూర్తిగా ఇజ్రాయిల్‌ను బలపరిచింది. ఏ వ్యూహంతో ఇప్పుడు తిరిగి సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకోవలన్నదే ఇప్పుడు అసలు సమస్య.

సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని బలపరిచేలా ఇప్పుడున్న చిక్కు పరిస్థితి నుండి దానిని తప్పించడం ఒక్కటే ట్రంప్ లక్ష్యం కాదు. దానితోబాటు సామ్రాజ్యవాద కూటమిపై అమెరికా పెత్తనాన్ని కూడా బలంగా నెలకొల్పాలని ట్రంప్ కోరుకుంటున్నాడు. "అమెరికాను మళ్ళీ గొప్పగా చేద్దాం" అన్న ట్రంప్ నినాదం పాశ్చాత్య సామ్రాజ్యవాద ఆధి పత్యంలో తిరుగులేని విధంగా ప్రపంచాన్ని మార్చడం, దానితోబాటు ఆ సామ్రాజ్యవాదానికి తిరుగులేని నాయకుడిగా అమెరికాను నిలబెట్టడం అనే లక్ష్యాన్ని కలిగివుంది. యూరప్ దేశాలు అమెరికన్ ఇంధన వనరులమీద ఆధారపడాల్సిన పరిస్థితిని కల్పించడం, అందుకోసం రష్యా నుండి సహజ వాయువును యూరప్‌కు సరఫరా చేసే నార్డ్ స్ట్రీమ్-2 పైప్‌లైన్‌ను పేల్చివేయడానికి అమెరికన్ గూఢచర్య సంస్థలను ఉనయోగించడం ఈ లక్ష్య సాధన కోసమే.

అయితే ట్రంప్ వ్యూహంలో ఒక ప్రధానమైన వైరుధ్యం ఉంది. నాయకత్వ స్థానాన్ని పొందాలనుకునేవారు అందుకోసం తగిన మూల్యాన్ని చెల్లించాల్సివుంటుంది. కాని ట్రంప్ ఎటువంటి మూల్యాన్నీ చెల్లించకుండానే నాయక త్వాన్ని చెలాయించాలను కుంటున్నాడు. నాయకత్వ స్థానాన్ని కలిగివుండాలనుకునే అమెరికా తక్కిన ప్రధాన పెట్టుబడిదారీ దేశాలతో జరిపే వాణిజ్యంలో ఆ దేశాల ఆకాంక్షలకు అనుగుణంగా దిగుమతులను ఎక్కువగా చేసుకుని సహకరించాలి. తద్వారా సంక్షోభం ముదరకుండా నివారించాలి. దాని వలన అమెరికా కొంత వాణిజ్య లోటును అద నంగా భరించాల్సి వుంటుంది. గతంలో నాయకత్వ స్థానంలో ఉన్న బ్రిటన్ కాని, ఇటీవలి కాలం వరకూ అమెరికా కాని ఇదే చేస్తూ వచ్చాయి. యూరప్ ఖండంలోని తక్కిన పెట్టుబడిదారీ దేశాలతోను, అమెరికా తోను నడిపిన వాణి జ్యంలో లోటును బ్రిటన్ భరిస్తూ వచ్చింది. ఆ లోటును తన ఆధీనంలోని వలస దేశాలను కొల్లగొట్టి తెచ్చిన సంపద ద్వారా భర్తీ చేసుకుంది.

రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం సామ్రాజ్యవాద శిబిరానికి నాయకత్వ స్థానంలోకి వచ్చిన అమెరికా కు అటువంటి అవకాశం లేదు (వలస విధానం అంతమైంది). అందుచేత తక్కిన సంపన్న పెట్టుబడివారీ దేశాలతో అది నడిపిన వాణిజ్యం అమెరికాను అంతకంతకూ ఎక్కువగా రుణాల ఊబిలోకి నెట్టింది. మరింత లోతుల్లోకి దిగజారి పోకుండా ఆపడానికే ట్రంప్ "అమెరికాను మళ్లీ గొప్పగా చేద్దాం" అన్న నినాదం ఎత్తుకుని తన వాణిజ్య భాగస్వాముల మీద అధికంగా సుంకాలు విధించడానికి పూనుకున్నాడు.

ఒకవైపు ద్రవ్యలోటు పెరగకూడదంటూ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి తెస్తున్న ఒత్తిడి ఫలితంగా పెట్టు బడిదారీ ప్రపంచంలో డిమాండ్ పడిపోయింది. ప్రభుత్వ వ్యయాన్ని పెంచడానికి సంపన్నులపై అధిక పన్నులు వేయ కూడదని కూడా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పట్టుబడుతోంది. దీని ఫలితంగా ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఇప్పుడు ట్రంప్ విధించే అధిక సంకాలు ఈ సంక్షోభాన్ని మరింత తీవ్రం చేయకమానవు. దాని భారం అమెరికా మినహా తక్కిన పెట్టుబడిదారీ దేశాలమీద ఎక్కువగా పడుతుంది.

"రొట్టె రొట్టెలానే ఉండాలి, అదే

# శ్రీ భూలక్ష్మి దేవి అమ్మవారి 50వ వార్షికోత్సవం



**అక్షర విజేత జీలుగుమిల్లి.**

జీలుగుమిల్లి మండలం దర్భాగూడెం గ్రామంలో సోమవారం ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో అమ్మవారి సన్నిధిలో కలసస్థాపన జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి గడ్డం మణగు రవికుమార్ అమ్మవారి ప్రత్యేకపూజా కార్యక్రమాల్ని ప్రారంభించిన నిర్వహించారు ఆలయ అర్చకులు జర వల్లభుల త్రినాధ మూర్తి శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లా కార్యదర్శి గడ్డంమణగు రవికుమార్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము, వేగేసిన రాధాకృష్ణన్ రాజు, కిఆలయ కమిటీ వారు చిరు సత్కారాన్నినిర్వహించారు.

# సర్వేలు నూరు శాతం పూర్తి కావాలి



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)**

ప్రభుత్వ సూచనల ప్రకారం గ్రామాల్లో చేపట్టిన సర్వేలను త్వరితగతిన నూటికి నూరు శాతం పూర్తి చేయాలని తాడేపల్లిగూడెం ఎంపీడీవో మల్లాది విశ్వనాథ్ పేర్కొన్నారు. స్థానిక మండల కార్యాలయంలో మండల స్థాయి అధికారుల, కార్యదర్శుల, సచివాలయ సిబ్బందికి సర్వేలపై సోమవారం రివ్యూ సమావేశం నిర్వహించారు. వెనుకబడిన గ్రామాల్లో సర్వేను మార్చి నెలాఖరులోగా విచ్చేయాలన్నారు. వెనుకబడిన గ్రామాల పట్ల కార్యదర్శులు సర్వేలో తాడేపల్లిగూడెం మండలం జిల్లాలోని ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఇంచార్జి డి ఈ కే వెంకట్రావు, ఈవో పి ఆర్ డి వెంకటేష్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ ఆర్డబ్ల్యూఎస్ పాల్గొన్నారు.



# పోసానిని అదుపులోకి తీసుకున్న నరసరావుపేట పోలీసులు



**అక్షర విజేత నరసరావుపేట**

నటుడు పోసాని కృష్ణమురళిని అదుపులోకి తీసుకున్న పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులు.పి.టి వారెంట్ పై అదుపులోకి తీసుకున్న నరసరావుపేట పోలీసులు.వైద్య పరీక్షలు నిర్వహించి నరసరావుపేటకు తరలిస్తున్న పోలీసులుస్థానిక టూటౌన్ పీఎస్లో 153,504,67 ఐటీ యాక్ట్ కింద పోసానిపై కేసు నమోదు ఇవాళ మధ్యాహ్నం కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కోరే అవకాశం.

# మోడల్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**నందవరం మోడల్ స్కూల్లో విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహణ..**
**సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాసుల. శ్రీనివాసరావు**



**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :**

మర్రిపాడు మండల పరిధిలోని నందవరం వద్ద గల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాసుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు మాట్లాడుతూ లింగ సమానత్వం మరియు సవాలు చేసే పాత్రాచియల్ నిబంధనలను ప్రోత్సహించడంలో పురుషుల ప్రమేయం యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పోసానికి గుండె దడదడ
# జైలు గోడల్లో కటకట

**అక్షర విజేత,అమరావతి:**

కళాకారుడికి అభినందనలు ప్రాణం. ఈ ఊపిరి నిలిపినోళ్లే దేవుళ్లు. వాళ్లే అభిమానులు. అంతే కాదు సహకళకారుల కాళ్లకు మొక్కే గుణాన్నీనేర్పుతాయి. కానీ ఈ అభినందనలే అహంభావానికి పునాది వేస్తాయి. ఇంకేముందీ ఆత్మాభిమానం రగులుతుంది. అతివిశ్వాసం స్వైర విహారం చేస్తుంది. సభ్యతను చంపేస్తుంది. అసభ్య పదజాలమే కవిత్వంగా పరిఢవిల్లి..కడకు ఆ కళాకారుల్ని సభ్య సమాజానికి దూరం చేస్తుంది. అవును మేటి పదాలతో తన మాటల గారడీతో సినీ డైలాగ్ రచయితగా ఖ్యాతి సాధించిన పోసాని కృష్ణమురళి ప్రస్తుతం.. ఏపీ జైళ్లల్లో కుమిలిపోక తప్పటం లేదు. 17 కేసుల్లో చిక్కుకున్నారు. ఒక కోర్టు బెయిల్ ఇస్తే.. మరో కోర్టు అరెస్టు వారెంటు ఇచ్చే పరిస్థితి. ఇదీ సరే .. మేమే ముందు పీటీ వారెంట్ తెచ్చాం. మాకే అప్పగించండి, అని ఏపీలోని వివిధ జిల్లాల పోలీసులు జైళ్ల ముందు క్యూ కడుతున్న వైనం .. ప్రస్తుతం పోసాని కళ్లల్లో నీళ్లు గుక్క తిప్పుకోవటం లేదు. అయ్యో హాస్యశ్రీ.. లవ్ యూ రాజా అంటూ అభిమానులు మదన పడుతున్న తీరు ఇది.

**ఆంధ్రప్రభ, సెంట్రల్ డెస్క్?**

టాలీవుడ్ మాటల మాంత్రికుడు.. సహజ నటుడు.. దర్శకుడు.. సినీ నిర్మాత పోసాని కృష్ణ మురళీ పొలిటికల్ గేమ్?లో సెల్ఫ్ గోల్ చేసుకున్నారు. మితిమీరిన వాక్ స్వాతంత్ర్యం నోటి దూల ఖ్యాతిని అంటగట్టింది. ఆయన సంధించిన వాక్బాణాలు రివర్స్? గేర్?లో ఆయన్నే కృష్ణజన్మస్థానానికి దారిచూపగా.. ఇక జైలులో పోసాని మురళీగానం గతి తప్పింది. హిందోళరాగంలో అందరినీ ఆకట్టుకున్న మెంటల్ కృష్ణ ప్రస్తుతం రాజంపేట జైలులో తోడి రాగంలో కుమిలిపోతున్నాడు. ఈ సంగతి సరే.. ఏపీలోని నరసరావుపేట, అల్లూరి జిల్లా, అనంతపురం జిల్లా పోలీసులు .. పీటీ వారెంట్లతో రాజంపేట జైలు అధికారుల ఎదుట ప్రత్యక్షమై.. తమకే తొలుత లవ్ రాజాను అప్పగించాలని మొరాయించిన హాస్య సన్నివేశం కాస్త.. సీరియస్ సీన్?గా మారింది. ఔను మీడియా రంగ స్థలంలో పోసాని కృష్ణ పండించిన నోటి దూల పంచాగం వికటించింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్, ఇక జనసేనాధిపతి పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితాలపై చెలరేగిన పోసాని కృష్ణ చివరకు ఆయా నాయకుల కుటుంబ సభ్యులను ఏకిపారేశారు.

**అయ్యో .. ఇక శ్రీ కృష్ణజన్మస్థానమే..**

మళ్లీ ఏపీలో వైసీపీ అధికారంలోకి వస్తుందనే ప్రగాఢ అతివిశ్వాసంతో వికటాట్టహాసం చేశారు. ఆ పార్టీని జనం తూర్పారబట్టటంతో.. అసలు నిజం గ్రహించి..రాజకీయ సన్యాసాన్ని ప్రకటించినా.. పోసానికి అసలు కష్టాలు తప్పలేదు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పోలీసులు తొలుత పోసానిని హైదరాబాద్?లో అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పోసాని తన సహజ ఆత్మగౌరవాన్ని ప్రదర్శించారు. పోలీసులపై వ్యంగ్య భాణాలు సంధించారు. ఇంకేముందీ ఆయనకు పోలీసులు జైలు గోడల అనుభవాన్ని ప్రసాదించారు. కనీసం రెండు రోజులు జైలు నిద్రకు చాన్స్ ఇచ్చారు. ఆ తరువాత మళ్లీ సినీ ఫక్కీలో అనారోగ్యం డ్రామాను తెరమీదకు తీసుకువస్తే వికటించింది. సోమవారం కోర్టులో బెయిల్?పై విచారణ జరుగుతుంది, ఎట్టకేలకు బెయిల్ వస్తుందని ఆశపడిన పోసాని కలను ఏపీ పోలీసులు భగ్నం చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులు క్రైమ్ నెంబర్ 142/2024 ప్రకారం 153, 504, 67 సెక్షన్ల కింద పోసాని కృష్ణ మురళీపై కేసు నమోదు చేశారు. తమ కస్టడీకి అప్పగించాలని కోర్టును ఆశ్రయించి పీటీ వారెంటుతో రాజంపేట జైలుకు వచ్చారు. అంతలోనే అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతపురం రూరల్ పోలీసులు కూడా చేరుకున్నారు. తమ స్టేషన్?లలోనూ పోసాని కేసులు నమోదు చేసిన విషయాన్ని వివరించారు. తొలుత తాము వచ్చామని, తమకే పోసాని కృష్ణను అప్పగించాలని నరసరావు పేట పోలీసులు అభ్యర్థించారు. ఇక చేసేది లేక.. ఉన్నతాధికారుల ఆదేశాలతో పోసాని కృష్ణను నరసరావుపేట పోలీసులకు అప్పగించే సమయంలో.. మరో ట్విస్ట్ తెరమీదకు వచ్చింది. మళ్లీ తనకు గుండె నొప్పి అంటూ పోసాని కృష్ణ గావుకేక పెట్టారు. ఈ సారి ఆయనను జైలు అధికారులు ఆసుపత్రికి తరలించలేదు. రాజంపేట ఆసుపత్రి డాక్టర్లే జైలుకు వచ్చారు. అంతా నార్మల్ అంటూ వెళ్లిపోగా.. ఇక పోసాని కృష్ణ పల్నాడు పోలీసులతో వెళ్లక తప్పలేదు.

**అభిమానుల తిట్ల దండకం..**

ఎందుకొచ్చిన రాజకీయాలు .. హాయిగా మాటలు రాసుకుని సినిమాలు తీస్తే సరిపోయేదని పోసాని అభిమానులు చిటపటలాడుతున్నారు. ప్రజారాజ్యం పార్టీలో చేరి చిలకలూరి పేటలో పోటీ చేసినప్పుడు ప్రజాస్వామ్యంలో ధన స్వామ్యం తగదని .. నోట్లతో ఓట్లు కొనేది లేదని వాదిస్తే.. జనం ఓడించిన విషయాన్ని అభిమానులు గుర్తు చేస్తున్నారు. ఆ రోజే రాజకీయాలు వద్దనుకుంటే బాగుండేదని, 150 సినిమాలకు మాటలు రాసి.. నటుడిగా, దర్శకుడిగా టాలీవుడ్ ను ఏలిన కృష్ణకు రాజకీయమే మెంటల్ తెప్పించిందని అభిమాన జనం వాపోతున్నారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఏపీ స్టేట్ ఫిల్మ్ అండ్ థియోటర్ డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా క్యాబినేట్ ర్యాంకు పదవి దక్కటంతో.. ప్రత్యర్థులను హీనాతి హీనంగా తిట్టగలిగిన మాటల మాంత్రికుడి పాత్ర పోషించి.. కడకు తన సినీ కెరీర్ ను ధ్వంసం చేసుకున్నారని పోసాని కృష్ణపై అభిమానులు తిట్లదండకం అందుకోవటం విశేషం.

# అర్హులైన పేద వారికి న్యాయం చేస్తాం

**సి.పి.ఐ. ప్రతినిధి బృందంకు బద్వేల్ ఆర్డీవో హామీ..!**



**అక్షరవిజేత,బద్వేలు/నెల్లూరు బ్యూరో :**

బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ. ఎస్టీ. బీసీ. ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన నిరుపేదలు గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు లేక పొట్ట చేత పట్టుకుని కుటుంబంతో సహా పట్టణ ప్రాంతాలకు వలస వచ్చి పట్టణంలో కూలి పనులు చేసుకుంటూ బద్వేలు పట్టణం రూరల్ పరిధిలో ఉన్న పీపీ కుంట. సి. కొత్తపల్లి. బాకరాపేట. ల నందు ప్రభుత్వ భూముల నందు పూరి గుడిసెలు. నివాస గృహాలు. ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేద ప్రజలకు ఉన్న చోటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి గాలి చంద్ర. ఆధ్వర్యంలో సోమవారం ఆర్డిఓ కార్యాలయం నందు సిపిఐ ప్రతినిధుల బృందం బద్వేల్ ఆర్డిఓ పి. చంద్రమోహన్ కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బద్వేల్ పట్టణం మరియు రూరల్ పరిధిలో ప్రభుత్వ స్థలాలు నందు నివాసాలు ఉన్న ప్రాంతాలను అధికారులతో కలిసి స్వయంగా పరిశీలిస్తానని అర్హులైన పేదలకు న్యాయం చేయడమే ప్రభుత్వం యొక్క లక్ష్యం అని తెలిపారు. నివాస గృహాలకు అనువైన స్థలం అయి ఉంటే ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా అధికారులు ప్రతి గృహాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో విచారించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

గత 11 రోజులు గా పి.పి.కుంట.

సి. కొత్తపల్లి. భాకరాపేట. ప్రాంతాల నందు ఉన్న నివాసితులు తమ ఆరోగ్యాలను సైతం ఫణంగా పెట్టి 11 రోజులు గా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారని వీరికి బాసటగా ప్రభుత్వం నిలబడి న్యాయం చేయాలని సిపిఐ ప్రతినిధి బృందం కోరింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డమాను వీరశేఖర్. పి.చంద్రశేఖర్. పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు.రూరల్ కార్యదర్శి ఎన్. ఇమ్మానుయేల్. ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్. రవికుమార్.చెన్నయ్య. జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. విజయలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రాలన్నింటికీ మూలశాస్త్రం రసాయన శాస్త్రం

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి
## ఆచార్య కంచర్ల గంగాధరరావు,ఎ.ఎన్.యు. తాత్కాలిక ఉపకులపతి



**అక్షర విజేత మంగళగిరి....!**

నాగార్జున వర్సిటీ విజ్ఞాన శాస్త్రాలన్నిటికీ మూల శాస్త్రం రసాయన శాస్త్రం అని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ తాత్కాలిక ఉపకుల పతి ఆచార్య కంచర్ల గంగాధరరావు పేర్కొన్నారు. వర్సిటీలోని రసాయన శాస్త్ర విభాగంలో జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సులో తొలి రోజు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వర్తమాన కాలంలో మానవ వైద్యం నిమిత్తం ప్రయోగిస్తున్నటువంటి అనేక రకాల మందులు, ఎన్నో రకాల టీకాలు, ఔషధీకరణలో రసాయన శాస్త్రమే కీలక పాత్ర వహిస్తుందని తెలిపారు. అంతేకాకుండా వ్యవసాయ రంగంలో పురుగుమందుల తయారీలో, ఎరువుల తయారీలో రసాయన శాస్త్రాన్ని అనుసరించే వాటి తయారీ జరుగుతుందని రసాయన శాస్త్ర ఆవశ్యకతను తెలియజేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైన మేరకు తగ్గించాలని సూచించారు. కీలక ఉపన్యాసకులుగా పాల్గొన్న టాన్జానియా లోని దోడామ యూనివర్సిటీ కి చెందిన ఆచార్య ఎస్ బి నంబూరి రసాయన శాస్త్రం మానవ జీవన విధానంలో ఎలా సమ్మిళితం అయిందో వివరించారు. గ్రీన్ కెమిస్ట్రీ యొక్క ఆవశ్యకతను సోదాహరణంగా తెలియజేశారు. ఆచార్య ఎమ్.సుబ్బారావు గారు సంచాలకులుగా నిర్వహించిన ఈ సదస్సులో ఆచార్య దిట్ట కవి రామచంద్రన్ అధ్యక్షత వహించారు.

ఈ సదస్సులో ఎ ఎన్ యు తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం, వర్సిటీ ఓ ఎస్ డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవికుమార్, సైన్స్ కళాశాల ప్రాచార్యులు ఆచార్య కే వీరయ్య,దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, ఆచార్య ఎమ్ త్రిమూర్తి రావు, ఆచార్య ఆర్ శ్రీనివాసరావు, సత్యనారాయణ, , ఆచార్య పి పద్మావతి, సి ఎస్ ఆర్ ప్రోగ్రామర్ వెంకటరమణ, రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేశారు.

# ప్రజా ఆకాంక్షల ఏపీ బడ్జెట్..మంతెన రామరాజు

**అక్షరవిజేత,భీమవరం:**



ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్ రూ 3,22,359 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా ఆకాంక్షలకు అనుకూలంగా ఉన్నదని ఏపీఐఐసీ చైర్మన్ టిడిపి పశ్చిమగోదావరిజిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు తెలిపారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తి స్థాయి బడ్జెట్లో అభివృద్ధి సంక్షేమ హామీల అమలుకు సమ ప్రాధాన్యతనిచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేయడం జరిగిందన్నారు.వైసీపీ చేసిన విధ్వంసాల నుండి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్లను స్లంకిష్ట పరిస్థితుల సమస్యల అధిగమించి పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ను రూపొందించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబులకు ధన్యవాదాలు తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజల అంశాలకు అనుగుణంగా బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ రైతులు మహిళల కొనుగోలు శక్తి పెరిగేలా ప్రాంతీయ అసమానతలను అధిగమించేలా అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యమిచ్చే విధంగా రాష్ట్ర బడ్జెట్ ఉండడం ఆనందదాయకం అన్నారు.గత ప్రభుత్వ దుర్మార్గపు పన్నులను తొలగిస్తూ కొత్త పన్నులను విధించకుండా రాష్ట్ర రెవెన్యూ సమకూరేల మూలధన వ్యయానికి అధిక శాతం నిధులు కేటాయించారన్నారు. 2014–19 మధ్య టీడీపీ ప్రభుత్వాం మూలధన వ్యయం 59% ఖర్చు చేస్తే తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2019–24 మధ్య కేవలాం 22% ఖర్చు చేసిందని జగన్ పాలనలో మూలధన వ్యయం 60% తగ్గిందని తెలిపారు.ఎన్టీఆర్ భరోస కోసాం రూ.27,518 కోట్లు, తల్లికి వందనం పథకం కోసం రూ.9407 కోట్లు,

అన్నదాత సుఖీభవకు రూ.6300 కోట్లు, పోలవరానికి రూ.6705 కోట్లు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్స్ కోసం రూ.3377 కోట్లు,ఎస్సీ ఎస్టీల విద్యుత్ కోసం రూ.400 కోట్లు,రహదారుల నిర్మాణం కోసం రూ.4220 కోట్లు,విద్యుత్ శాఖకు 13600 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల అమలుకు నిధులు కేటాయించడంతో రాష్ట్ర ప్రజానీకం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# ఐపిఎస్ సునీల్ కుమార్‌ని సస్పెండ్‌ను వెత్తి వేయాలని ధర్నా







**అక్షరవిజేత,భీమవరం**

దళిత ఐపిఎస్ అధికారి సునీల్ కుమార్ పై కుట్ర పూరితంగా కక్ష కట్టి సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నామని దళిత జెఏసి సంఘాల సభ్యులు అన్నారు. సోమవారం భీమవరం అంబేద్కర్ సెంటర్ దళిత జెఏసి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం కుట్ర పూరితంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సస్పెండ్ చేయడం దారుణమని దళిత జేఏసి నాయకులు బండి మధు, గంటా సుందర్ కుమార్, కోనా జోసెఫ్, కేసి రాజు అన్నారు. దళిత నాయకులు విమానాలు ఎక్కకూడదా .. ఎక్కితే సస్పెండ్ చేస్తారా అని ప్రశ్నించారు. విల్లింగ్ ఇచ్చిన రెండు రోజున సస్పెండ్ చేయడం దళిత జాతిని అవమానించినట్లేనని, రాబోయే రోజుల్లో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. దళిత ఐపిఎస్ సునీల్ కుమార్ ని సస్పెండ్ ను వెత్తివేసి వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అలురి చిన్నారావు, ఈది రవికుమార్, బేతల కమలకర్, దర్మద, జి సందీప్, బి నాగరాజు, కెవి రత్నం, వై జోసెఫ్, బొంగ ఆదాము, పిల్మి శేఖర్, జి బాల యేసు, ఏం పీటర్ పాల్, ఏం బెంజిమెన్, ఎండి శామ్యూల్, ఏం ఏసు రత్నం, వి ప్రశాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.



# పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు .. ఎమ్మెల్యే అంజిబాబు

**అక్షరవిజేత,భీమవరం**



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ( అంజిబాబు) ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నెల రోజులపాటు నియమ నిష్టలతో కఠిన ఉపవాసాలు పాటిస్తున్న వారికి అల్లా దీవెనలు లభించాలని కోరుకుంటున్నామని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో సమాజంలో సామరస్యం, సొంతోషం సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలన్నారు.

# కాలువలపై శ్రద్ధ చూపకపోతే పశ్చిమ గోదావరి జిల్లా ఎడారినే...

**ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే అంజిబాబు**



**అక్షరవిజేత,భీమవరం :**

గత ప్రభుత్వం భీమవరం నియోజక వర్గంలో ఒక తట్ట చెత్త గాని తుడు గాని తీయలేదని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) దుయ్యబట్టారు. అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు భీమవరం నియోజకవర్గంపై మాట్లాడారు. దీని వల్ల మొదటి క్రాప్ చేయలేదని, ఇప్పుడు రెండు క్రాఫ్ వచ్చేసరికి శివారు ప్రాంతాలకు నీరు అందడం లేదని, కాలువలు సాగు, తాగు నీరు, మురుగు నీరు బయటికి వెళ్ళడానికి వీలు లేదన్నారు. అన్నపూర్ణగా ఉండే డెల్టా ప్రాంతం ఎడారిగా మారే పరిస్థితి వచ్చిందని, దీనిపై యుద్ధ ప్రాతిపదికన డెల్టా మోడరాజేషన్ తీసుకుని పూర్వం కాలువలు ఏ విధంగా ఉన్నాయో ఆ స్థాయికి తీసుకుని రాకపోతే వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేదన్నారు. ఇరిగేషన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే పశ్చిమ గోదావరి జిల్లా ఎడారిగా మారుతుందని అన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసర వస్తువులు అందజేత



**అక్షరవిజేత,వీరవాసరం :**

ఆపదలో ఉన్నవారికి సహాయ సహాయాలను అందించడం మానవత్వమని సంఘ సేవ కులు చెరుకువాడ రంగసాయి అన్నారు. వీరవాసరం మండలం రాయకుదురు గుడాల వారి వీధిలో షార్ట్ సర్క్యూట్ తో తోట రాంపండు తాటాకిల్లు దగ్ధమైంది. అగ్ని ప్రమాద బాధితుల ను దాతల సహకారంతో నిత్యవసర వస్తువులను అందించామని రంగసాయి తెలిపారు.

# పంచారామాల అభివృద్ధికి కృషి చేయండి

**ఎమ్మెల్యే అంజిబాబుకు వినతిపత్రాన్ని అందించిన శ్రీవేదవిజ్ఞాన పరిషత్ సభ్యులు....**



**అక్షరవిజేత,భీమవరం :**

పంచారామా క్షేత్రమైన సోమే శ్వరాలయ అభివృద్ధికి కృషి చేయాలని శ్రీవేదవిజ్ఞాన పరిషత్ సభ్యులు డివి బాల సుబ్రహ్మణ్యం, చెరుకువాడ రంగసాయిలు భీమవరం ఎమ్మెల్యే అంజిబాబును కోరారు. గత 24 ఏళ్లుగా శ్రీవేదవిజ్ఞాన పరిషత్, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పంచారామాలకు కనీస వసతులను కల్పించాలని కోరుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖకు వినతులు అందిస్తూనే ఉన్నామని, సిజిఎఫ్ సమావేశంలో కూడా ప్రతిపాదనలు చేశామని, దేవాదాయశాఖ ఈ ప్రతిపాదనకు ఆమోదానికి సన్నాహాలు చేసిన కొన్ని పరిణామాలతో ఆ ప్రతిపా దనలు ఆగిపోయాయని అన్నారు. భీమవరం సోమేశ్వరాలయ అన్నదాన సత్ర భవనం, పిలిగ్రామ్ సెంటర్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలనీ ఎమ్మెల్యే అంజి బాబును కోరుతున్నామని అన్నారు.

## విజయవాడ లో ప్రీమియం లాండ్రీ అండ్ డ్రై క్లీనింగ్ ఎక్సపెర్ట్స్ షాప్‌ను ప్రారంభించిన సెంట్రల్ ఎమ్మెల్యే బోండా



అక్షరవిజేత, ఎన్టీఆర్ జిల్లా, ప్రతినిధి

విజయవాడ, సింగ్ నగర్ ప్లై ఓవర్ పక్కన, రైతు బజార్ దగ్గర ప్రీమియం లాండ్రీ అండ్ డ్రై క్లీనింగ్ ఎక్సపెర్ట్స్ షాప్ ను ప్రారంభించిన సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు. ఈ సందర్భముగా నిర్వాహకులు మణి పొలవరపు మాట్లాడుతూ విజయవాడ నగరంలో మొత్తం 8 బ్రాంచ్ లు ఉన్నాయని, 9వ బ్రాంచ్ ఇక్కడ ప్రారంభించడం చాలా అనందంగా ఉందని,ఎనిమిది బ్రాంచ్ లను ఆదరించినట్లే ఈ బ్రాంచ్ ని కూడా ఆదరించాలని విజయవాడ ప్రజలను కోరుకుంటున్నానన్నారు. మా బ్రాంచ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు కి, కార్పొరేటర్లు ఎర్రబోతు రమణ, శ్రావణి, ఫర్విన్, షేక్ వలి, ఇంతియాజ్ లకు అభినందనలు తెలిజేస్తున్నానన్నారు. మా దగ్గర లాండ్రీ, డ్రై క్లీనింగ్, రోలింగ్, స్టేని మున్ మొదలగు సర్వీసులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉండి పంట కాలువ నందుల గుర్తుతెలియని మృతదేహం లభ్యం..!!

అక్షరవిజేత,ఉండి:



ఉండి స్థానిక రైల్వే గేట్ సమీ పాన ఉండి నుంచి ఆకివీడు కి వెళ్లే పంట కాలువ నుంచి ఉప్పుగుంటకు వెళ్లే చిన్న కాలువలోకి మృద్దేహం కొట్టు కొచ్చినట్లు పోలీసులు భావి స్తున్నారు గుర్తుతెలియని మృతి దేహం కనిపించడంతో స్థానిక సమాచారంతో ఉండి పోలీసులు మృదేహాన్ని గుర్తిం చారు మృతుడు సమాచారం లేత పసుపు రంగు టీ షర్టు ధరించి బ్లూ రంగు జీన్స్ ప్యాంట్ వేసుకొని ఉన్నడని సుమారు 40 సంవత్సరాలు వయసు ఉంటుందని నిర్ధా రించారు మృతుడి ఎత్తు 5.5 కుడి చేతి పై పచ్చబొట్టు అక్షరాలు ఉన్నట్లు గుర్తించారు మృతుడు శ్రీకాకుళానికి సం బంధించిన వ్యక్తిగా ప్రాథమిక సమాచారం ఉందని పూర్తి సమాచారం తెలియాల్సిందని ఉండి పోలీస్ సిబ్బంది తెలిపారు.

## మంత్రాలయం మండలంలో అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి సిపిఎం పార్టీ డిమాండ్

అక్షర విజేత మంత్రాలయం



మంత్రాలయం మండలంలో అర్హులైన నిరుపేద అందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఎం పార్టీ మంత్రాలయం మండల కార్యదర్శి హెచ్ జయరాజు.బి అనిలు అన్నారు. వీరు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నటు వంటి. వాళ్లందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అట్లాగే మంత్రాలయం మండల కేంద్రంలో చాలామంది పేదలు ఇంటి స్థలాలు లేక ఇల్లు లేక అద్దె ఇండ్లలో జీవనం గడుపుతూ కొనసాగిస్తున్నారు అలాంటి పేదలని గుర్తించి ఇంటి స్థలాలు కేటాయించాలని కూటమి ప్రభుత్వానికి సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో కి ఇవ్వడం జరిగింది పాల్గొన్న వాళ్లు.టి లక్ష్మన్న. దేవిపుత్ర. హనుమంతు. తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలకు ఐదుగురు విద్యార్థులు గైర్హాజర్

అక్షర విజేత రాజవొమ్మంగి,



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి స్థానిక గిరిజన గురుకుల కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలకు ఐదుగురు విద్యార్థులు గైర్ హాజరు అయినట్లు చీఫ్ సూపర్డెంట్ సంతోషి కుమారి తెలిపారు సోమవారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరానికి చెందిన తెలుగు పరీక్షకు 278 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరు కావలసి ఉండగా వారిలో 273 మంది విద్యార్థిని విద్యార్థులు మాత్రమే హాజరైనట్లు ఆమె తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాన్ని రంప చోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారని పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని పరీక్ష కేంద్రం వద్ద ఉన్న అధికారులకు ఆయన సూచించారని తెలిపారు

# విద్యార్థి దశలోనే సేవా భావం కలిగి ఉండాలి





అక్షర విజేత , పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)

విద్యార్థి దశలోనే క్రమశిక్షణ సేవాభావం కలిగి ఉండాలని సమగ్ర శిక్ష సహాయ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పీఎంసీ స్కూల్స్కు భారత్ అండ్ గైడ్స్ కు విద్యార్థులను ఎందుకు చేశారు. దీనిలో భాగంగా స్కాట్స్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయులకు బేసిక్ కోర్స్ మాస్టర్ గైడ్ కెప్టెన్ ఫైనాన్సింగ్ పై శిక్షణ నిర్వహించారు. మాట్లాడుతూ జిల్లా నుంచి 24 పాఠశాలలో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయని ప్రతి స్కూల్ నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు హాజరవుతారని చెప్పారు. విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని దేశానికి సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. స్కాట్స్ అండ్ గైడ్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాల్లో ఉద్యోగ భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. స్కాట్స్ అండ్ గైడ్ కార్యదర్శి ఉంగరాల నాగేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి వి హనుమ, ప్రిన్సిపాల్ బి రాజారావు పాల్గొన్నారు.

# మానవ రహిత వాహనాల తయారీపై విస్తృత పరిశోధనలు




అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)

మానవ రహిత వాహనాల తయారీపై ప్రపంచ వ్యాప్తంగా విస్తృత పరిశోధనలు నిర్వహిస్తున్నారని ఐఐటి హైదరాబాద్–తీహాన్ డైరెక్టర్ డాక్టర్ పి.రాజ్యలక్ష్మి తెలిపారు. ఏపీ నిట్ లో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో అన్మేన్డ్ ఏరియల్ వెహికల్స్ ఫర్ వైర్ లెస్ కమ్యూనికేషన్ అండ్ రిమోట్ సెన్సింగ్ అనే అంశంపై ఐదు రోజులపాటు నిర్వహించనున్న స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను ఆమె సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ భానావతు నర్సింహారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ రాజ్యలక్ష్మి ఆన్ లైన్ ద్వారా మాట్లాడుతూ మనవరహిత వాహనాల్లో డ్రోన్లు కీలకపాత్ర పోసిస్తున్నాయన్నారు. గౌరవ అతిథి ఐఐటి హైదరాబాద్ ఆచార్యులు డాక్టర్ జీవీవి.శర్మ మాట్లాడుతూ కృత్రిమ మేధ, మేషన్ లెర్నింగ్, డ్రోన్ టెక్నాలజీ వినియోగం రోజురోజుకు పెరుగుతుందని చెప్పారు. రిమోట్ కంట్రోల్ సహాయంతో పనిచేసే సమర్ధవంతమైన డ్రోన్లు అందుబాటులోకి వస్తన్నాయని వివరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి మాట్లాడుతూ నిఘా నేత్రాలుగా డ్రోన్లు అద్భుత పాత్ర పోసిస్తున్నాయని చెప్పారు. మనుషులు వెళ్లలేని కొండలు, పర్వతాలు వంటి ప్రాంతాలకు సైతం డ్రోన్లు సులువుగా వెళ్లగలుగుతున్నాయన్నారు. నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ వి.సందీప్, ఆచార్యులు డాక్టర్ గుర్రాల కిరణ్ కుమార్, డాక్టర్ కార్తికేయ శర్మ పాల్గొన్నారు.



# తప్పుడు కథనాలు ప్రచురిస్తే ఏ ఛానల్ అయినా ఊరుకునేది లేదు కుటమి నాయకులు



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడికి, ఎమ్మెల్యే యనమల దివ్యకి బ్రాందీ షాపుల ద్వారా ఇసుక మట్టి ద్వారా ప్రతినెల ముడుపులు అందుతున్నాయి అన్న ఎన్ టీవీలో ప్రసారమైన కథనాలపై తుని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండిపడ్డారు.

కాకినాడ జిల్లా, తుని లో కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు చింతమనీడి అబ్బాయి ఎన్టీవీ లో వచ్చిన కథనాలను అవాస్తవమని, వాస్తవాలు తెలుసుకుని ప్రసారం చేయాలని, కొద్దిమంది చానల్ లను అప్రతిష్టపాలు చేయడానికి ఇలాంటి కథనాల ను ప్రోత్సహిస్తారని అన్నారు. మాజీ షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ సుర్ల లోవరాజు మాట్లాడుతూ మచ్చలేని నాయకుడిగా ఎదిగిన యనమల రామకృష్ణుడు ను నియోజకవర్గంలో మచ్చ తీసుకురావడానికి తప్పుడు కథనాలతో ప్రచారం చేయడం తప్పని, ఇలాంటి కథనాలు పునరావృతం అయితే పరువు నష్టం దావా వేసే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. తుని మున్సిపల్ మాజీ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు జరిగిన గ్రావెల్ కుంభకోణాలు, లిక్కర్ స్కాములు, పేకాట క్లబ్లు అవన్నీ అప్పటి రోజులని, ఇప్పుడు అలాంటివేమీ జరగలేదని ప్రశాంతంగా పాలన జరుగుతుందని,

వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరిస్తే కూటమి నాయకులు ఎవరు ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కుసుమంచి శోభారాణి భర్త సత్యనారాయణ మాట్లాడుతూ వాస్తవలేవో అవాస్తవాలేవో తెలుసుకుని ప్రచారం చేస్తే ఛానల్ కు మంచి పేరు వస్తుందని, ఇటువంటి తప్పుడు కథనాలతో వార్తలు ప్రచురిస్తే చూసేవాళ్ళు నవ్వుతారని అన్నారు. మరొక్కసారి ఇటువంటి తప్పుడు కథనాలు ప్రసారం చేస్తే పరిస్థితులు వేరేగా ఉంటాయని కూటమి నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో బోనం చినబాబు, మల్ల గణేష్, బోడపాటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం పట్టణంలో మార్చి 8న భారీగా మహిళా దినోత్సవ ర్యాలీ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు సూచించారు మార్చి 8న మహిళా దినోత్స వంలో భాగంగా భారీగా ర్యాలీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు...**





**అక్షరవిజేత,భీమవరం:**

సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా దినోత్సవ ర్యాలీ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళ పండుగగా పేర్కొనే మహిళా దినోత్సవం రోజున ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ప్రకాశం చౌక్ నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు సుమారు వెయ్యి మంది వివిధ వర్గాల మహిళలు, విద్యార్థినులతో భారీ ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థినులచే ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుకు సన్నాహక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో ఐసిడిఎస్, డిఆర్డిఏ, మెప్మా, వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖల మహిళ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థినులు మహిళా దినో త్సవ ర్యాలీలో పాల్గొనను న్నట్లు తెలిపారు. ఈ సమా వేశంలో ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిఎంహెచ్వో బి.బాను నాయక్, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, ఐసిడిఎస్ నోడల్ అధికారి విజయలక్ష్మి, లైన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజు, వెస్ట్ బెర్రీ డైరెక్టర్ ఎన్.మహేష్ వర్మ, ప్రముఖ సంఘ సేవకులు కంతేటి వెంకటరాజు, మెప్మా, వ్యవసాయ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణపతికి పంచామృతా భిషేకం

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)**



ఫాల్గొణ శుద్ధ చవితి సందర్భంగా స్థానిక రామచంద్ర పేటలోని శ్రీకృష్ణ యోగ ధ్యాన మందిరం అభయ గణపతికి ఆలయ అర్చకులు ఇవటూరి శశికాంత్ శర్మ పంచామృతాభిషేకం సహస్రనామార్చన నిర్వహించారు. స్వామివారికి ఇష్టమైన గరిక, మల్లెపూలను సమర్పించారు. అనంతరం శ్రీ కృష్ణాష్టకము, గణపతి అధర్వ శీర్షము పారాయ ణం చేశారు. పారాయణంలో బొబ్బిలి వెంకటలక్ష్మి, మేడపాడు నాగలక్ష్మి ,నక్క రామలక్ష్మి పాల్గొన్నారు. మందిర రూపకర్త సద్గురువు పో కృష్ణవేణి మాతాజీ శిష్యులు రాత్రి సత్సంగ్ నిర్వహించారు. కార్యక్రమాలకు మందిర కార్యదర్శి ఇందుకూరి మోహన్ రాజు నేతృత్వం వహించారు.

# భాష్యం స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు



**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లిలో గల భాష్యం స్కూల్ లో విద్యార్థిని లకు "అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకుని సోమవారం లింగ సమానత్వమును ప్రోత్సహించ డంలో పురుషుల యొక్క ఆవశ్యకత మరియు పితృస్వామ్య వ్యవస్థలో ఎదురయ్యే సవాళ్లు" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు , ఈ కార్యక్రమంలో దేవరపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వి సుబ్రహ్మణ్యం , స్కూల్ ప్రిన్సిపాల్ పి. పేరయ్య నాయుడు చాంప్స్ ప్రిన్సిపాల్ షబానా యాజమాన్యం మరియు దేవరపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ కె నాగభూషణం, ఉమెన్ హెడ్ కాన్స్టేబుల్ విజయశ్రీ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

# తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో మంగళగిరి విద్యార్థుల ప్రతిభ

**1వెండి,5 రజతాలు కైవశం అభినందించిన,పురప్రముఖులు**



**అక్షర విజేత మంగళగిరి.....!**

హైదరాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియం నందు మార్చి 1,2 తేదీల్లో నిర్వహించిన 13వ ఇంటర్ స్కూల్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో మంగళగిరి ఈగల్ మార్షల్ ఆర్ట్స్ క్లబ్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు కోచ్ చిల్లపల్లి నరేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం మంగళగిరిలో ఆయన మాట్లాడుతూ పోటీల్లో 10మంది క్రీడాకారులు పాల్గొనగా వారిలో సబ్ జూనియర్స్ విభాగంలో కే. నాగ మణికంఠ వెండి పతకం, కాజ గ్రామానికి చెందిన బి. జస్విత, ఎస్. జయ శ్రీకర్ రెడ్డి, ఐ.లికితాక్షర్, ఈ. ధీరజ్, యూ. ధనుష్ కుమార్ లు రజత పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరికి కాజలోని ఈగల్ మార్షల్ ఆర్ట్స్ కార్యాలయంలో మెడల్స్, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. మాస్టర్ నరేంద్ర మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరూ 8నుండి12 సంవత్సరాల లోపు పిల్లలని అన్నారు. తొలిసారిగా ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని వెండి, రజత పతకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలువురు

# ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా సాధువులకు దుప్పట్ల పంపిణీ



**అక్షరవిజేత, శ్రీశైలం :**

శ్రీశైలం స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గంగాధర మండపం వద్ద సోమవారం టిడిపి కార్యకర్త దేశ ఆంజనేయులు దంపతులు 25 మంది సాధువులకు దుప్పట్లు, వాటర్ బాటిల్స్, అల్పాహారం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని దేశ ఆంజనేయులు అభిప్రాయపడ్డారు.

# అంగన్వాడీ విధులకు ఆటంకం కలిగిస్తే పోరాటాలు చేస్తాం అంటున్న సిఐటియు



**అక్షర విజేత మంత్రాలయం**

మంత్రాలయం మండలం చిలకలదోన గ్రామంలో అంగన్వాడి సెంటర్ వన్ లో విధులను నిర్వహిస్తున్న టీచర్ పై వచ్చిన పత్రిక ప్రకటన అవాస్తవమని సిఐటియు మంత్రాలయం మండల కార్యదర్శి టి భీమేశ్వరి అన్నారు వీరు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీలు కార్యకర్తలు చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఎన్నో ఒడి దుడుకులు తట్టుకుని రాజకీయ వేధింపులకు తట్టుకొని పిల్లలను తమ పిల్లలుగా భావించి విధులు నిర్వహిస్తున్న కూడా కొంతమంది ప్రజాసంఘాల పేర్లతో వచ్చి మహిళలను కూడా చూడకుండా వాస్తవాలు ఉన్నప్పటికీ వాస్తవాలు ప్రకారం మీరు డ్యూటీలు చేయడం లేదు అని మహిళ టీచర్లను విధులకు ఆటంకాలు కల్పిస్తూ వారిని మానసికంగా ఇబ్బందులు పెట్టే రకంగా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అలా మా వైపు నుంచి భవిష్యత్తులో ఎలాంటి ఆటంకాలు జరిగితే సరి చేసుకుంటామని వారు ప్రభుత్వాన్ని కోరారు ఇలాంటి సంఘటనలు వాస్తవం లేకుండా అవాస్తవమని చిత్రీకరించి అంగన్వాడి టీచర్లను ఇబ్బందులకు గురి చేస్తే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రమీలమ్మ .శ్వేత. ఇందిర. కళ్యాణి .తదితరులు పాల్గొన్నారు.

# లింగపాలెంలో 8వ తేదీ నుండి సరమ్మ తల్లి ఉత్సవాలు

**అక్షరవిజేత., చింతలపూడి**



లింగపాలెం గ్రామంలో వెలసిన శ్రీ సరమ్మ పేరంటాలు తల్లి తిరునాళ్ళ మహోత్సవములు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ నెల అనగా ది 8-3-2025 శనివారం నుండి ది 21-3-2025 శుక్రవారం వరకు శ్రీ సరమ్మ పేరంటాలు తల్లి తిరునాళ్ళ మహోత్సవ ములు. జరగనున్నాయి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ వారు తెలిపారు

# ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కిన చిలకలడోన అంగన్వాడి -1 టీచర్ సుందరమ్మ పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలి

**ఆదోని సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఏబీవీపీ నాయకులు మారుతి**



**అక్షర విజేత మంత్రాలయం**

మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామం నందు అంగన్వాడీ -1 సెంటర్లో విధులు నిర్వహిస్తున్న టీచర్ సుందరమ్మ గారి పై విచారణ జరిపించి విధుల నుండి తొలగించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మారుతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి మెనూ పాటించకుండా, ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలోకి తొక్కడం జరుగుతుందని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మెనూ పాటించాలని పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించి వారికి బాల్యంలోనే మంచి నడవడికలు నేర్పించాల్సిన అంగన్వాడీ టీచర్ సుందరమ్మ ప్రభుత్వ ఆకాంక్షలకు విరుద్ధంగా మీటింగ్ పేరుతో ఎలాంటి మూమెంట్ లెటర్ లేకపోయినా తమకు నచ్చినట్టుగా వ్యవహరించడం జరుగుతుం దని బాలింతలకు, చిన్న పిల్లలకు మంచి అలవాట్లు క్రమశిక్షణ నేర్పించాల్సినటువంటి చిలకలడోన గ్రామం అంగన్వాడి 1 సెంటర్లో విధులు నిర్వహిస్తున్నటువంటి టీచర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మరియు కోడిగుడ్లను అందించక పోవడం దారుణమని ఇష్టారాజ్యంగా ఆమె వ్యవహరిస్తూ తనకు నచ్చినట్లుగా విద్యార్థులకు వంట వండించడం జరుగుతుందని అంగన్వాడి టీచర్లే చిన్న పిల్లల పట్ల ఇలా చేయడం దారుణమని చిన్నపిల్లలు అందరూ హాజరు కాకపోయినా, హాజరు అయినట్టు వేసుకొని దుర్వినియోగం చేస్తూ ప్రతిరోజూ పదిమంది పిల్లలు అంగన్వాడీ సెంటరకు వస్తే ముప్పై మంది పిల్లలు వచ్చినట్లు రికార్డులలో చూపిస్తున్నారని అని వారు ఆవేదన వ్యక్తం చేశారు కావున సంబంధిత అధికారులు ఆమెపై విచారణ జరిపి విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి



**అక్షర విజేత రాజవొమ్మంగి,**

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు రోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అన్నారు అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు వైద్యాధికారిని సుష్మ తో మాట్లాడుతూ రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని అలాగే గర్భిణీ లకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు అనంతరం ఆసుపత్రిలో మందులు కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు.